క్లుప్తంగా

వైభవంగా గంగమ్మ జాతర



దీపాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

వి.కోట: మండలంలోని కర్రిపల్లి గ్రామ దేవతైన గంగమ్మ జాతరను గ్రామస్తులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా సోమవారం రాత్రి నుంచే మహిళలు పొంగళ్లు, దీపారాధనలు సమర్పించడం ప్రారంభించారు. సోమవారం రాత్రి అమ్మవారి శిరస్సు ఊరేగింపు పురవీధుల్లో డప్పులు, బాణసంచా వేడుకలతో వైభవంగా జరిగింది. మంగళవారం ఉదయం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు విచ్చేశారు. భక్తులు అమ్మవారికి జంతుబలులు సమర్పించి మొక్కులు చెల్లించి అన్నదానం చేపట్టారు.

ఎంపీడీఓ కార్యాలయంలో తనిఖీ



ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి

పెద్దపంజాణి: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని మంగళవారం జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బంది హాజరు పట్టిక, సెలవుల రిజిస్టరుతో పాటు కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం సర్వేపై ఆరా తీశారు. జూలై 1వ తేదీ నుంచి జరిగే జగనన్న సురక్ష పథకం విజయవంతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ భాస్కర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్స్ సెక్టార్ స్థాయి సమావేశం

గంగవరం: మండలంలోని అంగన్‌వాడీ వర్కర్స్‌కు సెక్టార్ స్థాయి సమావేశాన్ని మబ్బువాళ్లపేట అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. సూపర్‌వైజర్ గీతమ్మ మాట్లాడుతూ 0 నుంచి 5 ఏళ్ల పిల్లలకు బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని, అలాంటి చిన్న పిల్లలున్న గృహాలను సందర్శించి అవగాహన కల్పించాలని సూచించారు. 29 మంది సెక్టార్‌స్థాయి అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుడు మృతి



కబడ్డీ క్రీడాకారుడు లోకేష్(ఫైల్)

పుంగనూరు: పట్టణానికి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు లోకేష్(50) మంగళవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈయన రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని, పలు అవార్డులు సాధించారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, వైస్ చైర్మన్ సీఆర్ లలిత, వైఎస్సార్‌సీపీ నాయకులు జయకృష్ణ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, రాయలసీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దిన్‌షరీఫ్ సంతాపం తెలిపారు.

విద్యా సామగ్రి పంపిణీ



విద్యాసామగ్రి అందజేస్తున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని దిగువపోకలవారిపల్లెలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాత తిరుమల మధుసూదన్ వితరణ చేసిన నోటు పుస్తకాలు పెన్నులను ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. రెడ్డీశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పోకల చంద్ర, సర్పంచ్ ఉమాదేవి, ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, నాగరాజ ప్రసాద్, ముర్వత్‌బాషా, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

వాహనాల వేలంతో ఆదాయం

పలమనేరు: పలమనేరు సెబ్ పరిధిలో పట్టుబడిన పలు వాహనాలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్ వద్ద మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం 29 వాహనాలు ఉండగా 24 వాహనాలను వేలంలో పాటదారు దక్కించుకున్నారు. తద్వారా ప్రభుత్వానికి రూ.6.14 లక్షలు లాభం వచ్చినందని అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ అయేషాబేగం తెలిపారు. ఈ వేలంలో స్థానిక సెబ్ సీఐ ఎల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

పలమనేరు: పట్టణ సమీపంలోని గంగవరం బైపాస్ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద ఎండీటీఎఫ్ స్క్వాడ్ మంగళవారం దాడులు నిర్వహించి గంగవరం మండలం బాలేపల్లికి చెందిన లోకేష్ రెడ్డిని అరెస్ట్ చేశారు. ఇతను కర్ణాటక నుంచి అక్రమంగా బైక్‌లో తెస్తున్న 89 టెట్రాప్యాకెట్ల మద్యాన్ని సీజ్ చేశారు. నిందితున్ని స్థానిక సెబ్ కార్యాలయం వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ మాధవస్వామి, ఎస్ఐ మస్తాన్‌వలి సిబ్బందితో కలసి అరెస్ట్ చూపారు.

మన ప్రభుత్వం పేదల పక్షం

- పేదవాడికి సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగనన్న
- చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ



ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: ప్రజాశ్రేయస్సు కోసమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎల్లవేళ్లలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని యాలకల్లు పంచాయతీలోని కేపీబండ, తిమ్మరాజుపురం, ఎర్రినాగేపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ మొత్తం 420 గృహాలను సందర్శించి, ప్రభుత్వ పథకాలను వివరించారు. ఇందులో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

పేదల పాలిట వరం..

రాష్ట్రప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద ప్రజల పాలిట వరాలుగా మారాయన్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలుతో ఒక్కో ఇంటికి రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూరడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలోనూ సీసీ రోడ్ల నిర్మాణ పనులు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లకు గ్రహణం పడితే, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి మారుమూల పల్లెకు రోడ్లు వేస్తున్నామని తెలిపారు.



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పేదవాడి సొంతిటి కల నెరవేరింది..

గతంలో ఏ ప్రభుత్వం కల్పించని సౌకర్యాలను సీఎం జగనన్న రాష్ట్రంలో కల్పించారని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ ఇళ్లు లేకుండా ఉండకూడదన్న లక్ష్యంతో ప్రతి పేదవారికి సొంతింటి కల సాకారం చేసి పేద ప్రజల గుండెల్లో జగనన్న దేవుడిగా నిలిచాడన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మే ప్రసక్తే లేదు..

గత టీడీపీ పాలనలో చంద్రబాబు ప్రజలకు చేసిన ద్రోహం ప్రజలు ఇప్పటికీ మరువలేదని, మరోసారి బాబు ప్రజలను మోసపూరిత మాటలతో ముందుకు వస్తే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ సానుభూతిపరులు, జన్మభూమి కమిటీ సిఫార్సు చేసిన వారికి మాత్రమే ఇళ్లు, ఫించన్లు, ప్రభుత్వ పథకాలు దక్కేవన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కుల, మత రాజకీయాలకు అతీతంగా పథకాలను అందిస్తూ దేశానికే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఏదైనా సాంకేతిక లోపాల వల్ల అర్హత ఉండి పథకాలు అందకపోతే మీ పరిధిలోని సచివాలయంలో ఫిర్యాదు చేయాలని వెంటనే మీ సమస్యను పరిష్కరిస్తారని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌రెడ్డి, ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీరాములరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు శశికళ, జేసీఎస్ మండల కన్వీనర్ కిషోర్‌కుమార్, సర్పంచ్ బషీర్, వార్డు మెంబర్ కుమార్‌రాజా, ఎంపీటీసీ విజయశాంతి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రెస్కో డైరెక్టర్ భూపతి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలి



చారాలలో పథకాల అమలుపై ఆరా తీస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

చౌడేపల్లె: అమ్మఒడి లబ్ధిదారులకు ఈకేవైసీని త్వరగా పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి వలంటీర్లకు సూచించారు. మంగళవారం ఆయన ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష, వైఎస్సార్ గృహ నిర్మాణ పథకం అమలుపై సమీక్షించారు. అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. చారాల సచివాలయ పరిధిలోని గ్రామాల్లో సీఈఓ , ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాల అమలు, సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్‌లు ఓబుల్‌రెడ్డి, విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి లత, వెల్ఫేర్ అసిస్టెంట్ అనీషా, మహిళా పోలీస్ మనిబాల తదితరులు ఉన్నారు.

రాయితీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న చెంగారెడ్డి, డాక్టర్ కళ్యాణ్

పుంగనూరు: రైతులకు రాయితీపై పశుగ్రాసం విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు సచివాలయాల మండల కన్వీనర్ చెంగారెడ్డి తెలిపారు. మంగళవారం డాక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏతూరు పశువైద్యకేంద్రంలో పాడి రైతులకు 75 శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలు, గొర్రెల్లో నట్టల నివారణకు మందులు పంపిణీ చేశారు. చెంగారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల తనిఖీ



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు జెడ్పీ హైస్కూలులో జరుగుతున్న నాడు-నేడు పనులను జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలతోపాటు విద్యార్థులకు చక్కని బోధన అందించాలని తెలిపారు. మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఇక్కడ పదో తరగతి పూర్తి చేసిన వారిని ఇక్కడే జూనియర్ కళాశాలలో చేర్పించాలన్నారు. హెచ్‌ఎం శ్రీవాణి, నాయకులు నాధమునిరెడ్డి, ఎస్‌వీ రమణ, రఫీ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలకు చెక్



పుంగనూరు: మాట్లాడుతున్న వక్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము



సదుం: సర్వేలో పాల్గొన్న నాయకులు

పుంగనూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలోని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము తెలిపారు. మంగళవారం పట్టణంలోని యాటీ కాంపౌండ్‌లో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

పటిష్టంగా నిర్వహించాలి

సోమల: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పటిష్టంగా నిర్వహించి, గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, ఎంపీపీ ఈశ్వరయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు కుసుమ అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లిమంద, కందూరు, తమ్మినాయనిపల్లె, వల్లిగట్ల సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు సయ్యద్ బాషా, ప్రభాకర, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే ప్రారంభం

సదుం: మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో జగనన్న సురక్ష సర్వే మంగళవారం ప్రారంభమైంది. అర్హులై సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరిస్తున్నట్టు సర్పంచ్ ఉషారాణి తెలిపారు. నాయకులు షబ్బీర్, వార్డు సభ్యుడు భాస్కర్, బాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సురక్ష సర్వే వేగవంతం చేయండి

రొంపిచెర్ల: జగనన్న సురక్ష సర్వేని వలంటీర్లు వేగవంతం చేయాలని ఎంపీడీఓ రాజేంద్ర అన్నారు. ఆయన రొంపిచెర్ల సచివాలయంలో జరిగిన శిక్షణలో పాల్గొని, ప్రసంగించారు. సర్పంచ్ ఇబ్రహీంఖాన్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎంపీటీసీ సభ్యులు సీరాజున్నీసా, కార్యదర్శి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

పులిచెర్ల(కల్లూరు): ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం అని ఎంపీపీ సురేంద్ర నాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, సచివాయాల కన్వీనర్ ముర్వత్‌బాషా తెలిపారు. మంగళవారం మతుకువారిపల్లె, వెంకటదాసరపల్లె, దిగువపోకలవారిపల్లె, కల్లూరు-1, 2, దేవళంపేట, ఎర్రపాపిరెడ్డిగారిపల్లె సచివాలయాల్లో జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెడ్డీశ్వరరెడ్డి, ఎస్ఎస్ రెడ్డిప్రకాష్, నాధమునిరెడ్డి, నాగరాజ ప్రసాద్, హేమసుందరరెడ్డి, గోవిందరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యుత్‌కు అంతరాయం

పలమనేరు: పలమనేరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని కుప్పం, చెన్నై- బెంగళూరు జాతీయ రహదారి పనుల్లో భాగంగా రోడ్ల వద్ద విద్యుత్ లైన్ల క్రాసింగ్ కోసం అప్పుడప్పుడు కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఈ పరిస్థితి ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు. బైరెడ్డిపల్లి, వీకోట, శాంతీపురం, కుప్పం ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఆర్థిక సహాయం

పుంగనూరు: సింగిల్ విండో సిబ్బంది వేణుగోపాల్ కుటుంబానికి ఆ విండో సీఈఓ వెంకట్రమణ ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక సింగిల్‌విండోలో పని చేస్తున్న సి.వేణుగోపాల్ మంగళవారం మృతి చెందారు. మేనేజర్ రాధారాణి, సీఈఓ వెంకట్రమణ ఆధ్వర్యంలో వేణుగోపాల్ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. మేనేజర్ మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగప్రసాద్, చిన్నరెడ్డెప్ప, రమణయ్య, రామరాజు, హాసియా, శ్రీవిద్య, శేఖర్, పార్వతి, జనార్దన్, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా బోధించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ-1 శ్రీరాములు

సోమల: ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాలు బోధించాలని ఎంఈఓ-1 శ్రీరాములు ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. స్కూల్‌లోని రికార్డులతో పాటు విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎల్లయ్య పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

పుంగనూరు: మండలంలోని మోదుగులపల్లెకు చెందిన ప్రభాకర్‌రెడ్డి గడ్డివామి సోమవారం అర్ధరాత్రి దగ్ధమైంది. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపకశాఖాధికారి సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో రూ.50 వేలు విలువ చేసే గడ్డి దగ్ధమైనట్లు తెలిసింది. ఆజాగ్రత్త కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపకశాఖాధికారి తెలిపారు.

కుష్టువ్యాధిపై సర్వే



సదుం: సర్వేలో పాల్గొన్న డాక్టర్ గిరీషా

సదుం: మండలంలో ఈ నెల 26వ తేదీ నుంచి కుష్టువ్యాధిపై సర్వే నిర్వహిస్తున్నట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గిరీషా తెలిపారు. మంగళవారం చెరుకువారిపల్లెలో నిర్వహించిన సర్వేలో ఆమె పాల్గొన్నారు. జూలై 16వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుందని చెప్పారు. అనుమానితులను గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయనున్నట్టు చెప్పారు. నిర్ధారణ అయిన వారికి చికిత్సలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, జానకి, దేవదాసు, సిబ్బంది నాగరత్న, రుక్మిణి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలపై దాడులు



దుకాణాల్లో దాడులు చేస్తున్న అధికారులు

పలమనేరు: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తున్న దుకాణాలపై శానిటేషన్ అధికారి రమణ సచివాలయ సిబ్బందితో కలసి మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెట్రోలు బంకు వద్ద ఉన్న స్వీట్‌స్టాళ్లలో భారీగా ప్లాస్టిక్ కవర్లను సీజ్‌చేశారు. దుకాణదారులకు రూ.5వేల జరిమానాలను విధించారు. ఇందులో సిబ్బంది గోవిందు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మరింత మెరుగుపరుస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ అలీమ్‌బాషా, చిత్రంలో కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి

పుంగనూరు: మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింతగా మెరుగుపరచనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా తెలిపారు. మంగళవారం కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని పలు విషయాలు, అలాగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేసే విషయమై చర్చించారు. కౌన్సిలర్ పూల త్యాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు పనులు చేయలేదని, వారితో చర్చించి, పనులు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలోని 26వ వార్డు కౌన్సిలర్ భారతి మాట్లాడుతూ విద్యుత్ ఇనుప స్తంభాలు షాక్ కొడుతున్నాయని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. కౌన్సిలర్ కిజర్‌ఖాన్ మాట్లాడుతూ అజెండాను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి ఈ-ఆటోలు వచ్చాయన్నారు. వీటి ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే కార్యక్రమం చేపడతామన్నారు. అలాగే మున్సిపాలిటీలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి నిధులతో కాలువలు, రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో జేసీబీల జోరు



జేసీబీ వాహనంతో గుంతలు తీస్తున్న దృశ్యం



జేసీబీతో తీసిన గుంత ఆనవాళ్లు

పలమనేరు: మండలంలోని పెంగరగుంట పంచాయతీ ముసలిమొడుగు గ్రామంలో సాగుతున్న ఉపాధి పనుల్లో కూలీల ద్వారా చేయించాల్సిన పనులను కొందరు యంత్రాల సాయంతో చేస్తున్నారు. అక్రమంగా సాగుతున్న పనులను మరి కొందరు రైతులు ఫొటోలను తీసి అధికారులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. మామిడి మొక్కలను నాటేందుకు కూలీల ద్వారా చేపట్టాల్సిన పనులను జేసీబీతో చేసినట్టు తెలిసింది. కాగా ఈ వ్యవహారాల వెనుక ఉపాధి సిబ్బంది హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై స్థానిక ఉపాధిహామీ ఏపీడీ వరప్రసాద్‌ను వివరణ కోరగా అక్కడ జరిగిన పనులను పరిశీలించి వాహనాల ద్వారా చేసుంటే బిల్లులను ఆపేస్తామని, ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

శాంతిపురం: రైతులకు సులువుగా స్థిరమైన ఆదాయాన్ని, వినియోగదారులకు ఆరోగ్యాన్ని ఇచ్చే చిరుధాన్యాల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మండల వ్యవసాయాధికారి అప్సోజి అన్నారు. మంగళవారం కొలమడుగులోని రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది, రైతుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తక్కువ నీరు, పెట్టుబడితో పండే రాగి, కొర్ర, సామ పంటల సాగు ఆవశ్యకతను వివరించారు. 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడంతో వీటికి డిమాండ్ పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హేమమాలిని, సర్పంచ్ మంజునాథ్, ఎంపీటీసీ దేవేంద్రప్ప పాల్గొన్నారు.

ముమ్మరంగా సర్వే

శాంతిపురం: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించే లక్ష్యంతో సాగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం మొదటి విడత సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎంకే పురం, కొలమడుగు, కెనమాకులపల్లి పంచాయతీల్లో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్తున్నారు. ఆయా ఇంటికి అందుతున్న పథకాలను తెలుసుకుంటూ ఇతర అర్హత ఉన్న పథకాలపై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధృవ పత్రాలు కావాల్సిన వారి వివరాలను నమోదు చేసుకుని ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం కొలమడుగులో సర్వే సాగుతున్న తీరును ఎంపీడీఓ హేమమాలిని పరిశీలించారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంఈఓ దామోదర

సదుం: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ-2 దామోదర తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నట్టు చెప్పారు. హెచ్‌ఎం సుబ్రమణ్యం, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆట వస్తువుల వితరణ



ఆట వస్తులను వితరణ చేస్తున్న దాత సీతారామయ్య

గంగవరం: మండల కేంద్రంలోని గంగవరం జెడ్పీ హైస్కూల్‌కు రూ.25 వేలు విలువ చేసే ఆట వస్తువులను పలమనేరు నివాసి శ్రీపురం సీతారామయ్య మంగళవారం వితరణ చేశారు. ఆటలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలుగుసాహిత్య సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు తెలిపారు. విద్యాభివృద్ధికి సహకరించే దాతలకు పాఠశాల హెచ్‌ఎం పరశురాం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

రొంపిచెర్ల: సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించారు. నాడు-నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా రూపు దిద్దుకున్నాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో సర్కారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.

జూలై 1న జగనన్న సురక్ష ప్రారంభం



పుంగనూరులో మంత్రుల పర్యటనపై ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి

పుంగనూరు: జూలై ఒకటిన రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష జిల్లాస్థాయి కార్యక్రమాన్ని పుంగనూరులో ప్రారంభించనున్నట్లు జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డితో కలసి ఆయన మార్కెట్ కమిటీలో సమావేశం నిర్వహించి, ఏర్పాట్లు పరిశీలించారు. సీఈఓ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హెచ్ఓ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ప్రతి సమస్యను పరిష్కరించడమే సురక్ష లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లైయ్స్ ఆఫీసర్ శంకరన్, డీఎం మోహన్, ఎంపీడీఓ నారాయణ, తహసీల్దార్ సీతారామన్ , వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కెంపేగౌడ జన్మదిన వేడుకలు



గుడుపల్లె: ర్యాలీలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

కుప్పం: కెంపేగౌడ 540 జయంతి వేడుకలను కుప్పంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వక్కలిగ కులస్తులు చెరువు కట్ట నుంచి కెంపేగౌడ చిత్రపటాన్ని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ భారీ ర్యాలీ చేశారు. ర్యాలీని ఉద్దేశించి జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ.. 1954 వరకు వక్కలిగలు బీసీలుగా కొనసాగారని, మధ్యలో ఓసీలుగా గుర్తించి వక్కలిగలను కష్టాలకు గురి చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జీఓను సవరించి వక్కలిగలకు బీసీ సర్టిఫికెట్లు ఇవ్వడం శుభదాయకమన్నారు. కార్యక్రమంలో వక్కలిగ నాయకులు రాజగోపాల్, శ్రీనివాస్, అశోక్‌కుమార్, వేణు, నాగరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గుడుపల్లె: మండలంలోని శ్రీరాళ్లగంగమాంబ ఆలయంలో వక్కలిగ కులస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడుపల్లె నుంచి కుప్పంకు భారీ ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులు, హేమాంబరగౌడు పాల్గొన్నారు.